ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

నిర్మల్ అర్బన్, జనవరి 6 : ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం గత నెల 28వ తేదీన ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమం నిర్మల్‌లో శనివారం నాటితో ముగిసింది. చివరి రోజులో భాగంగా 38 వ వార్డు నుండి 42 వార్డుల వరకు స్థానిక మోచీ సంఘం భవనం, గుండయ్య దవాఖాన, దేవరకోట ఆలయం, చింతకుంట వాడ, అంబేద్కర్ భవన్, మున్నూరు కాపు సంఘం భవనంలో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.

తానూర్‌లో..

తానూర్, జనవరి 6 : మండలంలోని ఎల్వత్, వడోన, ఖర్బలా, కోలూర్‌తండా గ్రామాల్లో శనివారం అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు అభయహస్తం దరఖాస్తులను అధికారులకు అందజేశారు. తహసీల్దార్ లింగామూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మామడలో..

మామడ, జనవరి 6 : పోతారం, ఆదర్శ నగర్, కమల్‌కోట్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. చివరి రోజు కావడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దరఖాస్తులు అంద జేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో శివాజీ, ఏపీఎం అరుణ, అధికారులు పాల్గొన్నారు.

మామడ : పోతారంలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీవో రమేశ్

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్ జనవరి 6 : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిందని ఎంపీడీవో మోహన్ సూచించారు. దిలావర్‌పూర్, గుండంపల్లి, న్యూ లోలం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించారు. ఎంపీవో అజీజ్‌ఖాన్, గ్రామ పంచాయతీ ఈవో చంద్రశేఖర్ తదితరులున్నారు.

కడెంలో..

కడెం, జనవరి 6 : ఆయా గ్రామాల్లో ప్రజాపాలన ముగిసినట్లు డీఆర్డీవో విజయ లక్ష్మి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుల ప్రక్రియ ముగిసిందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమో దు చేస్తామని వారు తెలిపారు.

భైంసాలో..

భైంసా, జనవరి 6 : భైంసాలో ప్రజా పాలన శనివారం ముగిసింది. 12, 13 వార్డులకు కమ్యూనిటీ హాల్, సిద్దార్థ నగర్‌లో దరఖాస్తులను స్వీకరించారు. వార్డుల్లో ఇవ్వని వారి దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు.


భైంసా : మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న సిబ్బంది

కడెం : దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

కడెం : కల్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఎన్నికల హామీలు నేరవేరుస్తాం

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

పెంబి, జనవరి 6 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొ న్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఎవరైనా ఒక్క రూపాయి లంచం తీసుకున్నా కఠిన చర్యలు తప్పవన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గార్యంటీల పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీపీ భూక్యా కవిత, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, ఏవో ఆసం రవి, సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, ఉపసర్పంచ్ స్వప్నిల్ రెడ్డి, కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణ పనులు ప్రారంభం

కడెం, జనవరి 6 : మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి చెక్‌డ్యాం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ చెక్‌డ్యాం నిర్మాణం వల్ల 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, సర్పంచ్ కుర్ర లక్ష్మి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో జయదేవ్, స్థానిక నాయకులు, కూలీ లు, తదితరులున్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కడెం, జనవరి 6: కడెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పంపిణీ చేశారు. తహసీల్దార్ రాజేశ్వరి, డిప్యూటీ నాయబ్ తహసీల్దార్ చిన్నయ్య, ఎంపీపీ అలెగ్జాండర్, సర్పంచ్‌లు జడ రాజమణి ఇందూర్, ప్రవీణ్, బొడ్డు గంగన్న, ఆనంద్, ఆర్క దివ్య మధు, మేకల రాజిరెడ్డి, బానవత్ బేబిరాజు, ఎంపీటీసీలు నర్సింగ్ రమేశ్, మల్లేశ్, మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేశ్, నాయకులు తక్కళ్ల సత్యనారాయణ, సాజిద్, గోళ్ల వెంకటేశ్, జడ రాజేశ్వర్, శివశంకర్ వరప్రసాద్, జక్కుల వెంకటి, పడిగెల భూషణం, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులున్నారు.

శరవేగంగా కంప్యూటరీకరణ

మామడ : వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

మామడ, జనవరి 6 : ప్రభుత్వం అమలు చేయబోమే ఆరు గ్యారెంటీలకు సంబంధించి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం మండల పరిషత్ కార్యాలయం, తహసీల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యదర్శులు, సిబ్బంది దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ ఆన్‌లైన్ నమోదు పక్రియను ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఎంపీవో గోవర్ధన్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పర్యవేస్తున్నారు.

కుంటాలలో..

కుంటాల, జనవరి 6 : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తీసుకున్న అభయహస్తం దరఖాస్తులు 8209, జనరల్‌వి 1768 వచ్చాయి. వీటికి సంబంధించిన ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియ ప్రారంభమైందని ఎంపీవో రహీం తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కడెం, జనవరి 6 : విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జతిన్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కడెంలోని జడ్పీ పాఠశాలలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు పునాది పాఠశాల విద్యానేనని పేర్కొన్నారు. బాల కార్మికులుగా మారి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధతో చదువుకోవాలని పేర్కొన్నారు. న్యాయవాదులు వెంకట్‌మహేంద్ర, బక్కశెట్టి కిశోర్, బాశెట్టి శివకుమార్, రాజశేఖర్, పసుల రాజలింగం, పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐ భీంరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలలో మాట్లాడుతున్న జడ్జి జతిన్‌కుమార్

నిర్మల్ కవికి పురస్కారం అందజేత

నిర్మల్ టౌన్, జనవరి 6 : నిర్మల్ పట్టణానికి చెందిన కవి సంస్కృతభాషా పండితులు బీ వెంకట్‌కు రెండో అంత ర్జాతీయ తెలుగు మహాసభల సాహిత్య పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమం డ్రిలో జరిగిన మహాసభల్లో 2024 సాహిత్య పురస్కారాలు ప్రకటించగా ఆంధ్రప్రదేశ్ నిర్వాహకులు కొల్లూరి పద్మ, కొత్తగూడెం రాజేశ్ చేతుల మీదుగా శుక్రవారం రాత్రి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నిర్మల్‌కు చెందిన పలువురు కవులు, కళాకారులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

రాములోరి అక్షింతల పంపిణీ

సోన్, జనవరి 6 : కడ్తాల్ గ్రామంలో శనివారం అయోధ్య రాములోరి అక్షింతలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకొని అక్షింతలను అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఇంటికీ అక్షింతలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, జనవరి 6 : ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామంలో అయోధ్య రాములోరి అక్షింతల ఊరేగింపు కార్యక్రమాన్ని శనివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, జనవరి 6 : రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని పూజిత అక్షింతలను శనిరవారం గడప గడపకు అందజేశారు. అక్షింతల శోభాయాత్ర నేతాజీనగర్‌లో కొనసాగింది. కిసాన్ గల్లీ వాసులు, తదితరులు ఉన్నారు.

వానల్‌పాడ్‌లో..

భైంసాటౌన్, జనవరి 6 : వానల్‌పాడ్ గ్రామంలో అయోధ్య రాములోరి అక్షింతలను ఇంటింటికీ అందించారు. ప్రధాన వీధుల గుండా అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. ఉప సర్పంచ్ దగ్గే ఈశ్వర్, నాయకులు రాంకుమార్, గణేశ్ పాటిల్ పాల్గొన్నారు.

భైంసా : అక్షింతలను అందిస్తున్న ప్రతినిధులు

క్రీడలతో మానసికోల్లాసం

పూజలు చేస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

భైంసా, జనవరి 6 : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం భైంసాలోని కిసాన్ గల్లీలో గల సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల విభాగ్ స్థాయి ఖేల్‌కూద్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ హాజరై మాట్లాడారు. శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఎంఈవో సుభాష్, సాదుల కృష్ణదాస్, నిర్మల్ జిల్లా యువజన క్రీడల అధికారి నాపేఖాన్, అయ్యన్నగారి భూమయ్య, డా. దామోదర్ రెడ్డి, కట్ట నాగాచారి, కుంట కాశీనాథ్, గాలి రవి, తూమోళ్ల దత్తాత్రి, కాండ్లి సాయినాథ్ అల్లకొండ రాజేశ్వర్, బాజనోల్ల రవి, ప్రధానోపాధ్యాయులు భోజన్న, దేవేందర్, గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి అభినందన

భైంసా, జనవరి 6 : జిల్లా స్థాయి క్రికెట్‌లో రాణించిన ముత్యాల మనోరంజన ని భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మె ల్యే రామారావు పటేల్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సీ కాంతిలాల్ పాటిల్ శనివారం అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. పలువురు సైతం అభినందించారు.

కిర్గుల్ (బీ)లో..

బాసర, జనవరి 6 : మండలంలోని కిర్గుల్(బీ) గ్రామానికి చెందిన ముత్యాల మనోరంజన మహారాష్ట్రలో జరిగిన కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపింది. ఈమె గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నది. కాగా శనివారం ఆమెను స్థానిక సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్, సాయిలు ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యాయు లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశానికి గడువు పొడిగింపు

సోన్, జనవరి 6 : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును పెంచినట్లు ఆర్సీవో అలివేలు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈనెల 6తో ముగియనుండగా 20వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని వివిధ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఆయా జిల్లాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ టౌన్, జనవరి 6 : నిర్మల్‌లోని శ్రీ జ్ఞాన సరస్వతి డిగ్రీ కళాశాలలో ఈనెల 8న జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ విఠల్‌రావు తెలిపారు. శాశ్వత ప్రతిపాదికన ఆక్సిస్ బ్యాంకులో ఉద్యోగ అవకాశాలున్నాయని, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులై 26 సంవత్సరాల్లోపు ఉన్నవారు అర్హులన్నారు. ఉద్యోగాలు కోసం నేరుగా ఉదయం 10 గంటలకు డిగ్రీ కళాశాలకు చేరుకోవాలని సూచించారు. నెలకు రూ. 20వేల వేతనం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నం. 8106764653లో సంప్రదించాలన్నారు.

ఆటో దహనం

ఖానాపూర్ టౌన్, జనవరి 6 : ఇంటి ఎదుట పార్కింగ్ చేసి ఉంచిన ఆటోకు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. ఎస్ఐ లింబాద్రి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కుమ్రంభీం చౌరస్తాలో మునుగూరి పరమేశ్వర్ ఉంటున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం తన ఇంటి ఎదుట ఆటోను పార్కింగ్ చేశాడు. అర్ధరాత్రి సమయంలో ఏవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆటోకు నిప్పంటించడంతో దగ్ధమైంది. ఘటన స్థలాన్ని ఎస్ఐ పరిశీలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లా ఎస్పీని కలిసిన నాయకులు

నిర్మల్ అర్బన్, జనవరి 6 : ఇటీవల నిర్మల్ ఎస్పీగా బాధ్యతలు స్వీక రించిన జానకి షర్మిలను శనివారం పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నాయకులు పాకాల రాంచందర్, మాజీ కౌన్సిలర్ కూన రాజేశ్వర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, కరిపెల్లి శ్రీనివాస్, దశరథ్, సాయినాథ్ రెడ్డి, గంగారెడ్డి ఉన్నారు.

పేద కుటుంబానికి సాయం

ఖానాపూర్ రూరల్, జనవరి 6 : ఖానాపూర్‌లోని శ్రీరాంనగర్‌కు చెందిన ఎంజాల నరేశ్ కుటుంబానికి కాలనీ వాసులు ఆర్థిక సాయం అందించారు. నెల క్రితం ఎంజాల నరేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. అతడికి ముగ్గురు పిల్లలు, భార్య ఉన్నారు. కాలనీ వాసులు కలిసి రూ. 61680 లను వారికి అందజేశారు. మామిడిపల్లి రాజ్ కుమార్, నర్సవ్వ, కాలేరి లక్ష్మి, కట్ట రాజలింగం, బోగు నర్సయ్య, కాలేరి రమేశ్, కాలేరి దివాకర్, లాండేరి చందు, అమంద రాజు ప్రణయ్ పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే ఫిర్యాదు చేయండి

నిర్మల్ అర్బన్, జనవరి 6 : ఆకతాయిలు యువతులను, విద్యార్థులను వేధిస్తే పోలీసులకు గానీ షీటీం బృందాలకు ఫిర్యాదు చేయాలని షీటీం ఎస్ఐ సుమాంజలి పేర్కొన్నారు. శనివారం నిర్మల్‌లోని సోమవార్ పేట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర సమంయంలో డయల్ 100, షీటీం 8712659550 నంబర్‌కు సమాచారం అందించాలని విద్యార్థులకు వివరించారు.

అన్నదాన సత్రానికి రూ.55 వేల విరాళం


సాంగ్వీలో రూ.55 వేల నగదును రమేశ్‌కు అందజేస్తున్న సభ్యులు

కుభీర్, జనవరి 6 : మండలంలోని సాంగ్వీలో శనివారం మున్నూరుకాపు సంఘం తరపున రూ.55 వేల నగదును తాలుకా సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేశ్‌కు అందజేశారు. బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మ వారి సన్నిధిలో మున్నూరుకాపు వసతి గృహంతో పాటు నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు వ్యక్తిగత, సంఘాల అధ్వర్యంలో విరాళాలను అందించి ఈకార్యంలో భాగస్వా ములు కావాలని సంఘం తాలుకా అధ్య క్షుడు రోళ్ల రమేశ్ కోరారు. సాంగ్వీ సంఘం అధ్యక్షుడు బీ గంగాధర్, రాములు, కత్తుర్ సురేశ్, లంక సురేశ్, భోజేందర్, మైస రాములు, చంద్రయ్య, మండల అధ్యక్షుడు సిద్ధం వివేకానంద, చిమ్మన్ పోశెట్టి, పీరాజీ, హన్మండ్లు, దాసరి రాందాస్ సభ్యులు పాల్గొన్నారు.

మొరం తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

దిలావర్‌పూర్, జనవరి 6 : మండలంలోని బన్సపల్లి ఒడ్డెపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో మొరం తవ్వకాలను శనివారం ఆయా గ్రామాల రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. తాము పట్టభూముల్లోని నుంచి మొరం తీసుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు. రైతులు పోలీస్‌లకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. జేసీబీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని మైనింగ్ అధికారులకు తెలియజేస్తామని పోలీస్‌లు తెలిపారు.

మొరం తవ్వకాలను అడ్డుకుంటున్న గ్రామస్తులు, రైతులు

చెకుముఖి పరీక్ష పోస్టర్ విడుదల

లక్ష్మణచాంద, జనవరి 6 : జన జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముఖి పరీక్ష గోడ ప్రతులను శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8,9, 10 తరగతులకు విద్యార్థులకు చెకుముఖి పరీక్ష నిర్వహించనున్నటు తెలిపారు. జిల్లా పరీక్షల సహాయ అధికారి పద్మ, పాఠశాల హెచ్ఎం రాజు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గాజర్ల నారాయణ వర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఏఈవో అంబాజీ

సోన్, జనవరి 6 : సోన్ మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో శనివారం రైతులకు భాస్కరాన్ని కరిగించే ఎరువుల వాడకంపై ఏఈవో అంబాజీ అవగాహన కల్పించారు. భాస్వరం కరిగించే జీవ రసాయన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. దీనివల్ల 30శాతం భాస్వరం ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు.

ఘనంగా ఆలయంలో ఉత్సవాలు

నిర్మల్ అర్బన్, జనవరి 6 : నిర్మల్ లోని పింజరిగుట్ట కాలనీలో శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ ఉత్సవాలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైభవంగా పల్లకీ సేవ

జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా పల్లకీ సేవను ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ప్రదక్షిణలు చేపట్టారు. ధర్మకర్తలు దేవేందర్ గౌడ్, గంగాధర్, బూరాజ్, గురు ప్రసాద్, పతికె రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లకీని ఊరేగిస్తున్న భక్తులు

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

సోన్, జనవరి 6 : ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సాఫ్ట్ బాల్ పోటీలకు సోన్ కేజీబీవీ విద్యార్థి ఎంపికైనట్లు ఎస్వో లత తెలిపారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన భువన తన ప్రతిభ చాటింది. ఈ నెల 16 నుంచి ఆర్మూర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All
OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ప్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677